క్లుప్తంగా

అంబేడ్కర్ బాటలో ముందుకెళ్తాం

శివ్వంపేట(నర్సాపూర్): అంబేడ్కర్ చూపిన బాటలో ముందుకు వెళ్తున్నట్లు మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజు బాబురావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉసిరికపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు నిరుడి కృష్ణ, ఎంపీటీసీ సత్తిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారావు, వీరేష్, ఆంజనేయులు, భిక్షపతి, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ వచ్చే వరకు దీక్ష విరమించం



దీక్ష చేస్తున్న నేతలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ వచ్చే వరకు దీక్ష విరమించమని అఖిలపక్షం నేతలు అన్నారు. పట్టణంలో రెవెన్యూ డివిజన్ సాధన కోసం కొనసాగుతున్న దీక్షలు బుధవారం నాటికి 24వ రోజుకు చేరుకున్నాయి. డివిజన్ వచ్చేవరకు తాము దీక్షలు విరమించమని, ఆందోళన తీవ్రతరం చేస్తామని అఖిలపక్షం నేతలు ప్రకటించారు. దీక్షలకు కుల సంఘాలతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంప్రదాయ వైద్యానికి భారత్ శక్తి కేంద్రం


జ్యోతి వెలిగిస్తున్న సొసైటీ సెక్రటరీ, ప్రతినిధులు

నర్సాపూర్: సంప్రదాయ వైద్యానికి భారత దేశం శక్తి కేంద్రమని శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఆదిత్య విస్సం చెప్పారు. బుధవారం స్థానిక బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గ్లోబల్ ట్రెండ్స్ ఇన్ ట్రెడిషనల్ మెడిసిన్ అండ్ ఎథ్నోఫార్మాకాలజీ అనే అంశంపై సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మనదేశంలో జీవ వైవిధ్య మొక్కలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఫార్మాస్యూటికల్ ఇంజనీర్‌గా సంప్రదాయ ఔషధాలను బల్క్ ప్రొడక్షన్‌లోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబె, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ పాల్గొన్నారు. సదస్సును పురస్కరించుకుని ఆదిత్య విస్సా, ప్రతినిధులు జ్యోతిని వెలిగించి సదస్సును ప్రారంభించారు.

ముక్కిన బియ్యం మాకొద్దు


లారీలో వచ్చిన ముక్కిన బియ్యం

శివ్వంపేట(నర్సాపూర్): రేషన్ దుకాణానికి ముక్కిపోయిన బియ్యం రావడంతో గ్రామస్తులు తిరిగి పంపిన సంఘటన మండలంలోని నవాబుపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ప్రజా పంపిణీ కోసం ప్రభుత్వం ఏప్రిల్ నెలకు సంబంధించి బియ్యం బుధవారం లారీలో గ్రామానికి వచ్చింది. బియ్యం ముక్కిపోయి ఉండడంతో పాటు పురుగులు ఉన్న విషయం గుర్తించిన గ్రామస్తులు ఆందోళన చేశారు. ముక్కిన బియ్యం మాకొద్దు అంటూ బియ్యాన్ని తిరిగి పంపించి వేశారు. ఈ బియ్యం వండుకొని తింటే రోగాలు రావడం ఖాయమని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ ఆరోపించారు.

రంజాన్ దుస్తుల పంపిణీ

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద మైనార్టీలకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, అధికారులు రంజాన్ తోఫా(కానుక)లను పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగవర్ధన్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించండి '

చిన్నశంకరంపేట(మెదక్): స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే డిమాండ్‌తో నిరాహార దీక్ష చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాజు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల, బీజేపీ నాయకులు తదితరులున్నారు.

మంజీరా నదిని తోడేస్తున్న అక్రమార్కులు

రెవెన్యూ అధికారులపై పారలు, రాళ్లతో దాడి


మంజీరా నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని మంజీరాలో అక్రమ ఇసుక రవాణా విచ్చలవిడిగా కొనసాగుతోంది. మండలంలోని తుక్కాపూర్ శివారు.. పాపన్నపేట మండలం ఎన్కేపల్లి, గాజుల గూడెం శివారులోని మంజీరా నది నుంచి పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఇసుక రవాణా అడ్డుకునేందుకు వెళ్లిన కొల్చారం ఆర్ఐపై ఇసుక తోడుతున్న వ్యక్తులు పారలతో దాడులకు దిగిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాలకు వెళితే నది నుంచి ఇసుక తోడుతుండడంతో భూగర్భ జలాలు ఇప్పటికే అడుగండి పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు నెత్తినోరు కొట్టుకుంటున్న అక్రమ ఇసుక రవాణా ఏమాత్రం ఆగడం లేదు. బుధవారం మంజీరా నదిలోకి వెళ్లిన ‹సాక్షి›కి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఇసుక అక్రమ రవాణాపై ఆరా తీయగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎన్కేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈ దందాకు తెరలేపుతూ ఇసుక అవసరమైన వారి వద్దకు వెళ్లి ముందస్తుగా బేరం కుదుర్చుకొని, ఒక్క ట్రాక్టర్ ఇసుకకు రూ.5వేల చొప్పున వసూలు చేస్తూ రెండు మండలాలకు చెందిన గ్రామాలకు ఇసుక రవాణాను చేస్తున్నట్లు తెలిసింది. సదరు వ్యక్తి పట్టపగలు ఇసుక రవాణా చేస్తున్నా.. అటువైపుగా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు. ఇసుక రవాణా పూర్తిగా కొల్చారం మండలం శివారు నుంచే జరగడం, ఇక్కడి అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో అధికారుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణా సాగుతున్నట్లు రైతులు ఆరోపించారు.

రెవెన్యూ అధికారులపై దాడి...

ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న కొల్చారం ఆర్ఐ ప్రభాకర్, మరో ఇద్దరు వీఆర్ఏలతో కలిసి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు నదిలోకి వెళ్లి మొబైల్‌లో దృశ్యాలను చిత్రీకరిస్తుండగా.. ఇసుక అక్రమ రవాణాదారులు ఆర్ఐని నీటిలోకి తోసేసి, వారిపై పారలతో దాడికి దిగినట్లు సమాచారం. ఈ విషయమే ఆర్ఐని వివరణ కోరగా.. దాడి జరిగిన విషయం వాస్తవమని, తమ ఫోన్లను గుంజుకొని పారలతో, రాళ్లతో దాడి చేశారని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా చేయొద్దంటూ 20 రోజుల క్రితం తుక్కాపూర్ గ్రామానికి చేరుకున్న రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో హెచ్చరించారు. ఐనా ఇసుక అక్రమ రవాణా ఆగకపోవడం శోచనీయం.


తుక్కాపూర్‌లో ఇసుక అక్రమ రవాణాపై హెచ్చరిస్తున్న రెవెన్యూ అధికారులు(ఫైల్)

అందరూ కంటి పరీక్షలు చేసుకోవాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ఉచితంగా గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ భారతి, మాజీ ఎంపీటీసీ నర్సింలు కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పరిశుధ్య కమిటీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


కంటి వెలుగు శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ఈద్గా వద్ద స్వచ్ఛ పనులు

నర్సాపూర్: రంజాన్ పండగను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా వద్ద బుధవారం ఈద్గా ఆవరణను శుభ్రం చేసే పనులు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది ఆవరణను శుభ్రం చేశారు. ఆవరణలో చెత్త చెదారం తొలగించి, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈద్గా వద్ద పండగ నాడు ప్రార్థనలు చేసేందుకు వీలుగా ఆవరణను శుభ్రం చేయించామని కమిషనర్ చెప్పారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

పట్టణంలోని 10, 11 వార్డుల్లో బుధవారం తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, ఆయా వార్డుల కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, రాజేందర్‌లతో పాటు కాలనీవాసులు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపాలిటీకి చెందిన స్వచ్ఛ ఆటోలు రాగానే తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని కమిషనర్ ప్రజలను కోరారు.


ఈద్గా వద్ద మున్సిపల్ సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలిస్తున్న కమిషనర్

అగ్ని ప్రమాదాలపై అవగాహన



రామాయంపేట(మెదక్): మంటలను ఆర్పే విధానాన్ని చూపుతున్న సిబ్బంది


నర్సాపూర్: పట్టణంలో..

రామాయంపేట(మెదక్): అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం వారు మంజీరా విద్యాలయంలో అగ్ని ప్రమాదాల్లో తీసుకునే జాగ్రత్తలను ప్రదర్శించారు. స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్‌లో ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఆర్పే విధానాన్ని వారు వివరించారు. అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు వెంటనే 101కు, సమీపంలో ఉన్న ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందజేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఫైర్‌మెన్‌లు నరసగౌడ్, నవీన్‌గౌడ్, డ్రైవర్ నరేందర్, పాల్గొన్నారు.

నర్సాపూర్: మంటలు చెలరేగినప్పుడు ఆర్పే విధానాలపై అగ్ని మాపక కేంద్రం సిబ్బంది ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జ్ అమర్నాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫైర్‌మెన్స్ శ్రీనివాస్, యాదగిరి, వెంకటేష్, జాన్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పట్టణంలోని పలు చోట్ల బుధవారం అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్ ఆవరణలో మంటలు చెలరేగినప్పుడు వాటిని మంటలను ఆర్పే విధానంపై విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇదిలా ఉండగా అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఇద్దరు ఫైర్‌మెన్స్ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేశారు.

ఖాదీ మాల్ ప్రారంభం

మెదక్‌జోన్: పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఖాదీ మాల్‌ను బుధవారం మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రావు, ప్రవీణ్ గౌడ్, బచ్చు పార్థివనాథ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి


ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): కుటుంబ సభ్యులకు భరోసా ఉండేందుకు ఇన్సూరెన్స్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతీ ఒక్కరూ చేయించుకోవాలని గోమారం ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ రవీందర్ అన్నారు. బ్యాంకు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న పలు ఇన్సూరెన్స్ పథకాల గురించి బుధవారం బ్యాంకు ఆవరణలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల ఉన్న ప్రతీ ఒక్కరు ప్రభుత్వ రంగా ఇన్సూరెన్స్ చేయించుకుంటే ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఏపీజీవీబీ పరిధిలో ఉన్న ఇన్సూరెన్ పథకాల గురించి వివరించారు. పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన చాకలి మహేశ్ 436 రూపాయలతో ఇన్సూరెన్స్ చేసుకోగా, రెండు నెలల క్రితం అనారోగ్యంతో ఆయన మృతి చెందాడు. దీంతో అతనికి మంజూరైన రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కుని అతని భార్య చాకలి రేణుకకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళశ్రీశైలం, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నవీన్, బ్యాంకు సిబ్బంది రవికుమార్, రాములు, వార్డు సభ్యులు, గ్రామస్తులు మురళి మనోహర్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

వ్యాయామంతో వ్యాధులను అరికట్టొచ్చు

తూప్రాన్: వ్యాయామంతోనే వ్యాధులను అరికట్టవచ్చని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ సమీపంలో పెద్ద చెరువుకట్టపై, మున్సిపల్ 5వ వార్డులో ఓపెన్ జీమ్ సెంటర్ల కోసం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు వెంకటేష్, శ్రీశైలం గౌడ్, దుర్గారెడ్డి, వెంకట్‌గౌడ్, రాజు, నాయకులు శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నర్సాపూర్: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. బీఆర్ఎస్ నాయకులు శేఖర్, శ్రీధర్‌గుప్తా ఉన్నారు.

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల తండాకు చెందిన బద్యానాయక్‌కు సీఎం సహాయనిధి నుంచి రూ. 44 వేలు మంజూరు కాగా బుధవారం బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారునికి చెక్కు అందజేశారు. పార్టీ రాష్ట్ర నాయకుడు పుట్టి అక్షయ్, నాయకులు పాల్గొన్నారు.


చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కాలనీలో వసతులు కల్పించాలి

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కనీస వసతులు కల్పించాలని కాలనీవాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.... తమ కాలనీ కొత్తగా ఏర్పాటు అవుతుందని, మిషన్ భగీరథ నీటి సరఫరా చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని వారు కోరారు. సీసీ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు వివరిస్తూ ఆయా వసతులు కల్పించాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా కమిటీ ఏర్పాటు

నర్సాపూర్: పట్టణ బీజేపీ ఎస్సీ మోర్చా కమిటీని ఏర్పాటు చేశామని ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడి చంద్రయ్య చెప్పారు. పట్టణ మోర్చా అధ్యక్షుడిగా కృష్ణ, ఉపాధ్యక్షుడిగా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులుగా జలంధర్, మహేష్, శ్రీశైలం, కోశాధికారిగా శ్రీనివాస్, మల్లేశ్, పలువురు కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు.

లబ్ధిదారుడి వాటా చెల్లించాలి


నర్సాపూర్: మాట్లాడుతున్న డీఆర్డీఓ శ్రీనివాస్, అధికారులు, నాయకులు

నర్సాపూర్: రెండో విడత గొర్రెల పంపిణీ కోసం లబ్ధిదారుల షేర్ అమౌంట్‌ను ఈనెల 24వరకు బ్యాంకుల్లో జమ చేయించాలని డీఆర్డీఓ శ్రీనివాస్ సూచించారు. బుధవారం పట్టణంలోని రైతు వేదికలో మండలంలోని గ్రామ పంచాయితీల కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో జెడ్పీటీసీ బబియానాయక్, ఎంపీపీ జ్యోతి, ఎంపీడీఓ మార్టిన్‌లూథర్, తహసీల్దార్ ఆంజనేయులు, పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ జనార్దన్ రావు, ఏపీఓ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో డీఏఓ (జిల్లా ఆడిట్ అధికారి), మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ కమలాద్రి, మండల పశువైద్యాధికారి రాజు, జేవీఓ క్రిష్ణకుమార్, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, ఎల్ఎస్ఏ వీరారెడ్డి పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): అర్హులైన గొర్రెల పెంపకం దారులు 21 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణవేణి తదితరులు హాజరయ్యారు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్, డీఎల్పీఓ రాజేంద్రప్రసాద్, పశు వైద్యాధికారి సుధాకర్, తహసీల్దార్ గంగా ప్రసాద్, భగీరథ ఏఈ భిక్షపతి, తదితరులుపాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్ఓ రవిప్రసాద్, పశువైద్యశాఖ అధికారులు, గ్రామకార్యదర్శులు, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణమూర్తి, వెటర్నరీ వైద్యులు లక్ష్మి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థికసాయం అందజేత**

శివ్వంపేట(నర్సాపూర్): ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం తప్పకుండా అందిస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని చెండి గ్రామంలో పేద కుటుంబాలకు చెందిన శేషగోని వెంకట్‌గౌడ్, ఉప్పరి మహేందర్ మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను బుధవారం ఆయన పరామర్శించి రూ. 5 వేల చొప్పున నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ ఎల్లం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్యంరెడ్డి తదితరులు ఉన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): నాటకాలు, రంగస్థల ప్రదర్శన కళలు కనుమరుగైపోతున్న ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లో నాటకాలు ప్రదర్శించడం గొప్ప విషయమని కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం తారా అంజిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి మండలంలోని సోమక్కపేట్ గ్రామంలో జరగనున్న సూర్యచంద్రుల నాటకానికి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, పాల్గొన్నారు.

◆ **కనీస వేతనాలు చెల్లించాలి**

మనోహరాబాద్(తూప్రాన్): తమకు కనీస వేతనాలు చెల్లించాలని ఐకేపీ వీఓఏలు తమ నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. బుధవారం 3వ రోజు తమ నిరసనలను మనోహరాబాద్ మండల కేంద్రంలో కొనసాగించారు. ప్రభుత్వం దృష్టి సారించి తమకు న్యాయం చేసే వరకు తమ నిరసనలను కొనసాగిస్తామని వీఓఏలు తెలిపారు.

◆ **సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని సీసీరోడ్డు పనులను ఉపసర్పంచ్ సురేఖ ప్రారంభించారు. వార్డు మెంబర్లు భూపాల్, మహేశ్, శ్రీనివాస్, రాజేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

◆ **బీజేపీలో చేరిక**

నర్సాపూర్‌రూరల్: మండలంలోని రెడ్డిపల్లిలో బుధవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 35 మంది బీజేపీలో చేరారు. నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నగేష్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు రాజుగౌడ్, కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

◆ **నిరుపేదలు ఇళ్లను క్రమబద్ధీకరించుకోవాలి**

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న నిరుపేదలు తమ ఇళ్లను క్రమబద్ధీకరించుకోవాలని తహసీల్దార్ భిక్షపతి తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 30 లోపు మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

◆ **విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని గౌతోజుగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, ఇన్‌చార్జ్ హెచ్ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్ కవిత, కార్యదర్శి నందిని, లక్ష్మీనారాయణ, వరమ్మ, మానస పాల్గొన్నారు.

◆ **చలివేంద్రం ప్రారంభం**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ఫైజాబాద్, గౌతాపూర్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చిట్కుల్ గ్రామంలో చిన్న హనుమాన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫైజాబాద్‌లో సర్పంచ్ మనోహర, ఎంపీటీసీ మల్లమ్మ, కార్యదర్శి నాగరాజు, యూత్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, చిట్కుల్‌లో సర్పంచ్ గోపాల్‌రెడ్డి చలివేంద్రాలను ప్రారంభించారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో డీఎల్పీఓ రాజేంద్రప్రసాద్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్, ఉప సర్పంచ్ బాబు, గ్రామ కార్యదర్శి నర్సింలు, కరోబార్ కొండల్ రెడ్డి, శాంతమ్మ పాల్గొన్నారు.

◆ **కాశీలో రుద్రపరిషత్ ఆధ్వర్యంలో హోమం**

పెద్దశంకరంపేట(మెదక్): గురుమదనానంద రుద్ర పరిషత్ ఆధ్వర్యంలో 51 మంది వేద పండితులతో పుణ్యక్షేత్రమైన కాశీలోని మణిమందిర్ శివాలయంలో రుద్ర సహిత హనుమత్ హోమాన్ని నిర్వహించినట్లు రుద్ర పరిషత్ కన్వీనర్ గుడి చంద్రశేఖర శర్మ బుధవారం తెలిపారు. పాండు రంగాచారి, గుడి రాఘవేంద్రాచారి, దత్తాత్రేయశర్మ, శ్యామ్‌నాథ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

◆ **జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి**

పెద్దశంకరంపేట(మెదక్): జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్ఓ రవిప్రసాద్, ఎంపీపీ శ్రీనివాస్‌లకు జూనియర్ పంచాయితీ గ్రామకార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాషా, నవీన్, మహిపాల్ తదితరులున్నారు.

అన్ని మతాలకు ప్రాధాన్యం


శివ్వంపేట(నర్సాపూర్): ముస్లింలకు దుస్తులు అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


పెద్దశంకరంపేట్‌లో..

శివ్వంపేట(నర్సాపూర్): అన్ని మతాలకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో బుధవారం సాయంత్రం కేహెచ్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు హన్మంత్‌రావు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అలాగే ముస్లింలకు రంజాన్ కానుకలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, దశరథ్, భిక్షపతిరెడ్డి ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్ల పోచమ్మదేవి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చాడు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్‌లో ముస్లింలకు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఇఫ్తార్‌విందు ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్, తదితరులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, మండల పార్టీ అధ్యక్షుడు మధు, జనార్దన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, పట్టణాధ్యక్షుడు గంగారెడ్డి, జైపాల్ గౌడ్, మైపాల్ గౌడ్ పాల్గొన్నారు.